RNI No - APTEL/2022/81596

# జనోదయ

janodaya

కరీంనగర్ శనివారం 23.05.2026 సంపుటి : 03 సంచిక : 164 పేజీలు : 08 వెల : రూ.5

Karimnagar Saturday 23.05.2026 Volume: 03 Issue 164 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190




TELANGANA ANDHRAPRADESH TRADE UNION
మానసాని కృష్ణా రెడ్డి, జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

## తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా



తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు.

వివరాలు..2లో..

## ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..



భారీ విజయంతో క్వాలిఫయర్ 1 ఆడాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లింది. ఉప్పల్‌లో 256 పరుగులు ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమివ్వగా.. కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సన్‌రైజర్స్ బౌలర్లు గొప్పగా రాణించినా ఆర్సీబీని 165లోపు కట్టడి చేయలేకపోయారు. దాంతో.. హైదరాబాద్ మూడో స్థానానికే పరిమితమైంది.

వివరాలు..2లో..

## జూన్‌లో రాజ్యసభ ఎన్నికలు

### సీఈసీ నోటిఫికేషన్ విడుదల



**హైదరాబాద్** : దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాల్లో ఖాళీ కానున్న 24 రాజ్యసభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని 4 స్థానాలతో పాటు గుజరాత్, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నారు. అదేరోజు ఓట్లు లెక్కిస్తారు. జూన్1న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలకు జూన్ 8 చివరి తేదీ కాగా జూన్ 9న నామినేషన్ల పరిశీల ఉంటుంది.అలాగే నామినేషన్ల విత్ డ్రాకు జూన్ 11 వరకు గడువిచ్చారు. అదేరోజు ఓట్ల లెక్కిస్తారు. జూన్ 20న ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది. కాగా, ఏపీ నుంచి ప్రస్తుతం రాజ్యసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీష్ ల పదవీ కాలం జూన్ జూర్ 26న ముగియనుంది.ఈ నేపథ్యంలో ఈ నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# విద్యుత్..కట్ కట

### జర జాగ్రత్తగా వాడండి..విద్యుత్ శాఖ సూచన

న్యూఢిల్లీ, మే 22 :
వేసవి తాపం దెబ్బకు దేశం నిప్పుల కుంపటిని తలపిస్తోంది. రోజురోజుకు ఎండలు, వడగాలుల తీవ్రత అధికమవుతోంది. అదే సమయంలో దేశంలో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరిగిపోతోంది. ఎండ వేడిమి, ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం అధికమవ్వడమే ఇందుకు కారణం. పగటి వేళల్లో విద్యుత్ డిమాండ్ రోజురోజుకి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యుత్ శాఖ ప్రజలకు కీలక పిలుపునిచ్చింది. విద్యుత్ వినియోగం అంశంలో కాస్త జాగ్రత్తలు పాటించాలని, ఆచితూచి వ్యవహరించాలని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేంద్ర విద్యుత్ శాఖ ఎక్స్‌లో శుక్రవారం ఓ పోస్టు చేసింది. "తీవ్రమైన వడగాలుల వల్ల దేశంలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. గత నాలుగు రోజులుగా నమోదైన విద్యుత్ డిమాండ్ గత రికార్డులను తిరగరాసింది. పగటి వేళల్లో ముఖ్యంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల మధ్య విద్యుత్ డిమాండ్ చాలా అధికంగా నమోదైంది. ఈ



డిమాండ్ మే 18వ తేదీన 257.37 గిగావాట్లుగా నమోదవ్వగా.. మే 19వ తేదీ అది 260.45 గిగావాట్లకు పెరిగింది. మే 20న 265.44 గిగావాట్లుగా నమోదైన విద్యుత్ డిమాండ్ మే 21వ తేదీకి ఏకంగా 270.82 గిగావాట్లకు చేరింది. పెరుగుతోన్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా చేసేందుకు మేము సిద్ధంగానే ఉన్నాం. అయితే, మండు వేసవి కావడంతో అందరం విద్యుత్ వినియోగంలో కొంచెం తెలివిగా, ఆచితూచి వ్యవహరిద్దాం" అని ఇంధన శాఖ పేర్కొంది. కాగా, శుక్రవారం మధ్యా హ్నం ప్రపంచంలోనే అత్యంత వేడిగా ఉన్న టాప్-100 నగరాల్లో 97 నగరాలు భారతదేశంలోనే ఉన్నట్టు ఏక్యూ:ఐ(ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) నివేదిక చెబుతోంది. ఏక్యూ:ఐ గణాంకాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 2. 50 గంటలప్పుడు ఒడిసాలోని బాలంగీర్‌లో, బిహార్‌లోని సాసారాంలో 48 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని వారాణసిలో 47 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. దేశంలోని చాలా నగరాల్లో శుక్రవారం మధ్యాహ్నం 45 డిగ్రీలకు పైనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు




**హైదరాబాద్, మే 22:** బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు.ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపిం చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచి పోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ధి పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## దేవాలయాలపై ప్రభుత్వాల నియంత్రణ చట్టాలు

### విచారణకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్

**న్యూఢిల్లీ:** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరిలో హిందూ దేవాలయాలపై ప్రభుత్వ నియంత్రణ చట్టాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టును ఆశ్రయించాలంటూ ఏప్రిల్ 2025న ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు వెనక్కి తీసుకుంది.దేవాలయాలపై ప్రభుత్వాల నియంత్రణ చట్టాలపై విచారణకు సుప్రీం కోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దక్షిణ భారతదేశంలోని హిందూ దేవాలయాలను ప్రభుత్వాలు తమ అధీనంలో ఉంచుకోవడాన్ని సవాలు చేస్తూ దాఖలైన కీలక పిటిషన్ల విచారణకు సుప్రీంకోర్టు శుక్రవారంనాడు అంగీకరించింది. కేసును హైకోర్టులకు బదిలీ చేస్తూ గతంలో ఇచ్చిన పాత ఆదేశాలను జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ సతీశ్ శర్మతో కూడిన ధర్మాసనం రద్దు చేసింది. చట్టాల చెల్లుబాటుపై జూలై 24 నుంచి మెరిట్స్ ఆధారంగా తామే తుది విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టంచేసింది. ఏపీ, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరిలో హిందూ ధార్మిక సంస్థల నియంత్రణ చట్టాలను పిటిషన్లరు సవాలు చేశారు. కేవలం హిందూ ఆలయాలనే నియంత్రించడం రాజ్యాంగం కల్పించిన మతస్వేచ్ఛ, సమానత్వ హక్కులకు విరుద్ధమని తమ పిటిషన్‌లో స్వామి దయానంద సరస్వతి ట్రస్ట్ పేర్కొంది. ఆలయాల హుండీ ఆదాయం, మిగులు నిధులను ప్రభుత్వాలు ఇతర కార్యకలాపాలకు మళ్లించడంపై పలువురు పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. సామాజిక సమానత్వం, నిధుల





అవినీతిని అరికట్టేందుకే ఆలయాల నిర్వహణలో ప్రభుత్వాలు జోక్యం చేసుకుంటున్నాయని రాష్ట్రాలు వాదన వినిపించాయి. ఈ నేపథ్యంలో ఈ అశంపై హైకోర్టును ఆశ్రయించాలంటూ గతంలో ఆదేశించిన సుప్రీంకోర్టు తాజాగా తామే స్వయంగా విచారణ జరుపుతామని స్పష్టం చేసింది. కాగా, సుప్రీంకోర్టు నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఏకీభవించారు. వేర్వేరు హైకోర్టుల కంటే సుప్రీంకోర్టు తేల్చడమే సముచితమని పేర్కొన్నారు.

జనోదయ



# భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు స్ఫూర్తిదాయకం

## రామగుండం మేయర్ మహంకాళి స్వామి

జనోదయ : గోదావరిఖని



నేటి తరానికి సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ ఆశయాలు స్ఫూర్తిదాయకమని రామగుండం నగర మేయర్ అన్నారు. భాగ్యరెడ్డి వర్మ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి భాగ్యరెడ్డి వర్మ చేసిన చిరస్మరణీయమైన సేవలను ఎప్పుడూ గుర్తుంచుకొని ఆయనను ఆదర్శంగా తీసుకొని అందరం కలిసి పని చేద్దామని అన్నారు. దళితుల కోసం, ముఖ్యంగా బాలికల చదువు కోసం 26 తెలుగు మీడియం పాఠశాలలను స్థాపించి , సమాజంలో నెలకొన్న అంటరానితనం, కుల వివక్షకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసి నాటి సమాజంలో ఉన్న జోగిని, దేవదాసి వ్యవస్థలకు వ్యతిరేకంగా ఉద్యమించి, బాల్య వివాహాలు, మద్యపానానికి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించిన మహానీయుడని అన్నారు. దళితులు ఆది హిందువులు అని ప్రకటించి వారిలో ఆత్మగౌరవ జ్యోతిని వెలిగించడంతో పాటు ఆయన చేసిన నిరంతర కృషి ఫలితంగానే 1931 జనాభా లెక్కల్లో నిజాం ప్రభుత్వం దళితులను 'ఆది హిందువులు'గా నమోదు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ . ఇ . గురువీర , కార్పొరేటర్లు కొలని కవిత , ధూళికట్ట సతీష్ , షేక్ బాబు మియా , చిదురాల నాగరాజు , నాయకులు బొంతల రాజేష్ , మారెల్లి రాజిరెడ్డి , ఆసిఫ్ పాషా, కాశీపెల్లి సతీష్ , టి పి ఎస్ నవీన్ ,సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ నగర పాలక , మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ హనుమకొండ పోలీస్




## గంటల వ్యవధిలో బాధితునికి రూ.70 వేలు, సర్టిఫికెట్లు అందజేత

## వివరాలు వెల్లడించిన హనుమకొండ సీఐ శివకుమార్

జనోదయ : వరంగల్

మహబూబాబాద్ కు చెందిన రాసాల ఉపేందర్ హనంకొండలోని లక్ష్మీ నరసింహ హాస్పిటల్‌లో పని ఉండి శుక్రవారం హనుమకొండ బస్టాండ్ వద్దకు వచ్చి అక్కడి నుండి ఆటో ఎక్కి హాస్పిటల్ దగ్గర దిగినాడు. ఆటోలోనే తన బ్యాగ్ ని మర్చిపోగా.. మళ్లీ గుర్తు వచ్చి బయటికి వచ్చి చూసేసరికి ఆటో అక్కడి నుండి వెళ్లిపోయినది. తను వెంటనే హనంకొండ పోలీస్ వారిని సంప్రదించగా.. పోలీస్ స్టేషన్లోని క్రైమ్ టీం కి సీసీటీవీ కెమెరాలో వెరిఫై చేయమని చెప్పగా.. మహిపాల్, అశోక్, రావుఫ్ లు ఆటోని సీసీ కెమెరాల ద్వారా వెరిఫై చేసినారు. ఆటోను ట్రాక్ చేసి కనిపెట్టి నారు. ఆటో వ్యక్తి నుండి బాధితునికి ఒరిజినల్ సర్టిఫికెట్లు, రూ. 70 వేల నగదు అతనికి అప్పగించినట్లుగా హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు.తన డబ్బు, సర్టిఫికెట్లను అప్పగించినందుకు హనుమకొండ పోలీస్ వారికి బాధితుడు ఉపేందర్ కృతజ్ఞతలు తెలిపినాడు. సీఐ తమ సిబ్బందిని గంటల వ్యవధిలోనే సమస్యను పరిష్కరించినందుకు అభినందించారు.

# స్టోన్ క్రషర్ల కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి

## బ్లాస్టింగ్‌తో గ్రామాన్ని కమ్మేసిన కాలుష్యం

## ఆత్మకూరులో కటాక్షపూర్ గ్రామస్థుల ఆందోళన

## సుమతి స్టోన్ క్రషర్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్

జనోదయ : హనుమకొండ



ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామ శివారులో ఉన్న సుమతి స్టోన్ క్రషర్ స్థానికులకు శాపంగా మారింది. క్రషర్ వల్ల వెలువడుతున్న కాలుష్యం, నిరంతరం జరుగుతున్న బ్లాస్టింగ్‌ల వల్ల ప్రాణహాని ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేసి,క్రషర్ మూసివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శుక్రవారం జాతీయ రహదారి 163 పై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. రెండు రోజులుగా క్రషర్‌లో భారీగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. దీనివల్ల గ్రామం మొత్తం ధూళి, దుమ్ము,కాలుష్యంతో నిండిపోయింది. దీంతో గ్రామంలోని చిన్నారులు, వృద్ధులు ఊపిరి పీల్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లాస్టింగ్‌ల ప్రభావం వల్ల క్రషర్ సమీపంలోని పంట పొలాలు కూడా పాడవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణహాని కలిగించే ఈ క్రషర్‌ను తొలగించాలని కోరుతూ ఇప్పటికే ప్రజాప్రతినిధులు,అధికారులకు ఎన్నోసార్లు విన్నవించినా,నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు మెరుగైన సేవలు

## జిల్లా స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

జనోదయ : హనుమకొండ





ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా వివిధ శాఖలు చేపట్టిన కార్యక్రమాలను అధికారులు సమావేశంలో వివరించినట్లు తెలిపారు.వ్యవసాయ రంగంలో హనుమకొండ జిల్లా రాష్ట్రస్థాయిలో రికార్డులు సృష్టించిందని పేర్కొన్నారు. జిల్లాలో లక్ష మెట్రిక్ టన్నుల వరి ధాన్యం, సుమారు 70 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సివిల్ సప్లైస్, ఐకేపీ, సహకార, రవాణా శాఖల సమన్వయంతో కొనుగోలు ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.రైతులు పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని, ఉద్యాన పంటలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ సాగు ద్వారా మెరుగైన లాభాలు పొందవచ్చని తెలిపారు. రైతులు ప్రభుత్వ అనుమతి పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఫార్మర్స్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందేందుకు రిజిస్ట్రీ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.పంట అవశేషాలను పొలాల్లో తగలబెట్టొద్దని, అది పర్యావరణ కాలుష్యంతో పాటు భూసార నష్టానికి దారితీస్తుందని రైతులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లా మంచి పురోగతి సాధించిందని, ఇప్పటికే 2 వేలకుపైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. జూన్ 2న భారీ స్థాయిలో గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రీ స్కూల్ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య, పుస్తకాలు, యూనిఫాంలు, రవాణా భత్యం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు, రైతులకు స్ప్రేయర్లు, స్ప్రింక్లర్లు, దివ్యాంగులకు బ్యాటరీ వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ, డీఆర్‌డీఏ, మహిళా శిశు సంక్షేమ శాఖతో పాటు ఇతర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను పరిశీలించి అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఓ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, యువజన క్రీడా శాఖ, ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు.ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి....అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రముఖ సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతిని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**పేద ప్రజలకు అండగా సిఎంఆర్ఎఫ్**

**పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నాం**

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**జనోదయ : పరకాల**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల టౌన్, పరకాల, నడికూడా, ఆత్మకూరు,దామెర మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..



58 మంది లబ్ధిదారులకు 24 లక్షల 27వేల 750 రూ విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామన్నారు.పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించటం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు.పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఇందిరా మహిళా డైరీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్,నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,మహాలక్ష్మి,గ్యాస్ సబ్సిడీ,వడ్డీ లేని రుణాలు,శ్రీనిధి రుణాలు,ఇందిరమ్మ ఇల్లు,తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

# హనుమకొండ నుండి హైదరాబాద్ ఎంజీబీఎస్ వరకు బస్సు రూటు మార్పు

**ప్రయాణికులు సహకరించాలి**

**ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్**

**జనోదయ : హనుమకొండ**

ఉప్పల్ క్రాస్ రోడ్డు వద్ద ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కారణంగా హన్మకొండ - ఎంజీబీఎస్ బస్సుల తాత్కాలిక రూట్ మార్పు హన్మకొండ నుండి హైదరాబాద్ (ఎంజీబీఎస్) వైపు ప్రయాణించే ప్రయాణికులకు ముఖ్య గమనిక. ఉప్పల్ క్రాస్ రోడ్డు వద్ద ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు జరుగుతున్నందున, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా బస్సు సర్వీసుల మార్గాలను తాత్కాలికంగా మారుస్తున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మార్పు బడిన ప్రయాణ మార్గాల వివరాలు...హన్మకొండ నుండి హైదరాబాద్ వెళ్లే మార్గం.రాజ ధాని, సూపర్ లగ్జరీ, డీ లక్స్ బస్సులు హన్మకొండ నుండి బయలుదేరి




ఘట్‌కేసర్, చెంగిచెర్ల, నల్లచెరువు, భగాయత్, నాగోల్, ఉప్పల్ క్రాస్ రో డ్, రామంతపూర్ మీదుగా నేరుగా ఎంజీబీఎస్ వరకు వెళ్తా యి. హైదరాబాద్ (ఎంజీబీఎస్) నుండి హన్మకొండ తిరుగు ప్రయాణంలో బస్సులు బయలుదేరి చే నెంబర్ ఉప్పల్ క్రా స్ రోడ్, పిస్తా హౌస్, చిల్కానగర్, నల్లచెరువు మీదుగా హన్మ కొండకు నడపబడతాయి.ఎక్స్‌ప్రెస్ బస్సులు హన్మకొండ ను ంచి ఉప్పల్ నల్లచెరువు వరకు మాత్రమే నడపబడును.ప్రయా ణికులు రోడ్డు నిర్మాణ పనుల దృష్ట్యా ఈ తాత్కాలిక మార్పు ను గమనించి, సురక్షిత ప్రయా ణానికి సహకరించవలసిందిగా రీజినల్ మేనేజర్ కోరినారు.

# టాప్-50
# ఉక్కపోత నగరాలన్నీ భారత్‌లోనే

**జాబితాలో భీమవరం, జగిత్యాల, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్**

**వాతావరణ అధ్యయన వెబ్‌సైట్ 'ఏక్యూఐ.ఇన్' వెల్లడి**

**న్యూఢిల్లీ, మే 22:** ప్రపంచంలోనే అత్యంత గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్న టాప్-50 నగరాలు అన్నీ కూడా భారత్‌లోనే ఉన్నాయని వాతావరణ అధ్యయన వెబ్‌సైట్ ఏక్యూఐ.ఇన్ వెల్లడించింది. శుక్రవారం ఉదయం 10 గంటల 50 నిమిషాలకు నమోదు చేసిన ఉష్ణోగ్రతల ప్రకారం ఈ జాబితాను ప్రకటించింది. వీటిలో తెలంగాణలోని జగిత్యాల (43 డిగ్రీల సెల్సియస్), ఆదిలాబాద్ (43), ఖమ్మం (42), వరంగల్ (42), ఏపీలోని భీమవరం (42) ఉన్నాయి. కాగా, ఒడిశాలోని బాలన్‌గిర్ 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో టాప్-50లో ప్రథమ స్థానంలో ఉంది. జాబితాలో సగానికి పైగా పట్టణాలు, నగరాలు ఉత్తరప్రదేశ్‌కు చెందినవే కావటం గమనార్హం. ఆ రాష్ట్రంలోని వారణాసి, బాందా, బరేలీ, అయోధ్యల్లో 42-43 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో పలు పట్టణాల్లో ఉష్ణోగ్రలు 46 డిగ్రీలను దాటాయి. ఢిల్లీ, దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) లోనూ 45 డిగ్రీల వరకూ చేరుకున్నాయి. వేడిగాలులు ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా మధ్యప్రదేశ్, యూపీ, బిహార్, హరియాణా, మహారాష్ట్రలకు వ్యాపించాయి. దీనిని భారత ఉపఖండం మీద ఆవరించిన 'హీట్ డోమ్' (వేడి పైకప్పు)గా వాతావరణ నిపుణులు అభివర్ణిస్తున్నారు. వాయువ్య ప్రాంతం నుంచి వీస్తున్న పొడిగాలులు, రుతుపవనాల రాకలో ఆలస్యం తదితర కారణాలతో ఎండలు ఇంత తీవ్రంగా ఉన్నాయని వారు విశ్లేషిస్తున్నారు. రానున్న కొన్ని రోజుల పాటు ఇదే పరిస్థితి ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) పేర్కొంది. పలు రాష్ట్రాలకు ఇప్పటికే ఆరెంజ్, రెడ్ అలర్ట్‌లను జారీ చేసింది. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లటం మానుకోవాలని, ప్రయాణా లను తగ్గించుకోవాలని, వడదెబ్బ తగిలితే తక్షణం చికిత్స తీసుకో వాలని వైద్యులు సూచిస్తున్నారు.



# సైబరాబాద్‌లో ప్రజా రవాణాను ఆదర్శంగా మారుస్తాం

## సైబరాబాద్ సీపీ డా ఎం. రమేష్

## ట్రాఫిక్ కష్టాలకు 'టెక్' చెక్

## సైబరాబాద్‌లో 'స్టూడెంట్ మొబిలిటీ ప్లాన్'

జనోదయ : శేరిలింగంపల్లి

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని విద్యాసంస్థల్లో విద్యార్థుల రవాణా సమస్యలను పరిష్కరించడానికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి మరియు భద్రతను పెంపొందించడానికి ఒక వినూత్నమైన "స్టూడెంట్ మొబిలిటీ ప్లాన్" (విద్యార్థుల రవాణా ప్రణాళిక)ను రూపొందించారు. ట్రాఫిక్ రద్దీ నివారణ, నిబంధనల అమలు, విద్యార్థుల భద్రత మరియు తక్కువ ఖర్చు అనే నాలుగు ముఖ్యమైన అంశాలే లక్ష్యంగా ఈ సరికొత్త విధానాన్ని తీసుకువచ్చారు. ఇందులో భాగంగా సైబరాబాద్ పోలీస్ మరియు సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ాజూజ) సంయుక్తంగా 526 విద్యాసంస్థల్లోని 4.1 లక్షల మంది విద్యార్థులపై క్షేత్రస్థాయిలో నిర్వహించిన సర్వేలో విద్యార్థుల రవాణా వ్యవస్థలో ఉన్న అనేక లోపాలు వెలుగు చూశాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా పాఠశాలలు, రవాణా ఆపరేటర్లు, తల్లిదండ్రులు మరియు పౌర అధికారులను ఒకే సమన్వయ వేదికపైకి తీసుకువచ్చేలా ఒక సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌ను సిద్ధం చేశారు. ఈ సరికొత్త రవాణా విధానంపై విద్యాసంస్థలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌లోని ఐఈఐ ఈఎస్‌సీఐ శతాబ్ది కన్వెన్షన్ సెంటర్‌లో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మరియు ఎస్‌సీఎస్‌సీ సంయుక్తంగా ఒక భారీ అవగాహన సదస్సును నిర్వహించాయి. సైబరాబాద్ పరిధిలోని సుమారు 500 విద్యాసంస్థలకు చెందిన 750 మందికి పైగా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, సురక్షితమైన ప్రయాణాన్ని అందించడానికి మరియు అందరికీ అందుబాటులో ఉండే జవాబుదారీతనంతో కూడిన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఈ సదస్సు ఒక కీలక అడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు టీజీఆర్‌టీసీ, సీఎంసీ (జవీజ), ఆర్‌టీఏ, డీఈఓ (ఇజూా) అధికారులు, విద్యాసంస్థల ప్రతినిధులు మరియు రవాణా ఆపరేటర్లు పాల్గొని, సర్వే ఫలితాలు మరియు వాటి పరిష్కారాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సదస్సులో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మరియు ఎస్‌సీఎస్‌సీ (ాజూజ) చైర్మన్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, ప్రతిరోజూ పాఠశాలల సమయాల్లో రవాణా వ్యవస్థ తీవ్రమైన ఒత్తిడికి గురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు ముగిసే సమయంలో కేవలం 15 నిమిషాల వ్యవధిలోనే సైబరాబాద్ వ్యాప్తంగా వివిధ క్యాంపస్‌ల వెలుపల దాదాపు 2 లక్షల వాహనాలు రోడ్లపైకి వస్తున్నాయని, ఈ రద్దీ కొన్ని రోజుల్లో సైబరాబాద్ ఐటీ కారిడార్‌లో పీక్ అవర్స్‌లో ఉండే ట్రాఫిక్ కంటే ఎక్కువగా ఉంటోందని రికార్డుల ద్వారా స్పష్టమైందని తెలిపారు. ఈ ట్రాఫిక్ సమస్య కుటుంబాల దైనందిన జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని, అందువల్ల దీనికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాల్సి ఉందన్నారు. సీపీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలను త్వరగా






దింపాలనే లేదా ఇంటికి తీసుకువెళ్లాలనే కంగారులో అసురక్షితంగా వాహనాలు నడుపుతున్నారని, దీనివల్ల కొన్ని ప్రాణాంతక ప్రమాదాలతో సహా అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రుల మధ్య సరైన సమాచారం లేకపోవడం వల్ల పిల్లలు పాఠశాలల్లోనే ఉండిపోవాల్సి వస్తోందని, ఈ గందరగోళం పిల్లలను మానసిక వేదనకు గురిచేస్తోందని చెప్పారు. ఉదయం పూట ఉండే ఈ కంగారు వల్ల పిల్లలు ప్రకృతి పిలుపులను కూడా సరిగ్గా స్పందించలేక జీర్ణక్రియ సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల కుటుంబాల్లో ప్రశాంతత లోపిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమం కేవలం తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్య మాత్రమే కాదని, ఇది సైబరాబాద్‌లో సుదీర్ఘకాలం పాటు కొనసాగే పౌర రవాణా సంస్కరణ అని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక ప్లాట్‌ఫారమ్ పిల్లల భద్రతకు మరియు సాఫీగా సాగే ట్రాఫిక్ కదలికలకు సమాన ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ విధానంలో పాల్గొనే అన్ని రవాణా వాహనాలు ఖచ్చితంగా నిబంధనలను పాటించాల్సి ఉంటుందని, అలాగే లాస్ట్-మైల్ కనెక్టివిటీ (చివరి మైలు ప్రయాణం) కోసం గిగ్ వర్కర్లు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇందులో భాగస్వామ్యం కల్పిస్తామని తెలిపారు. దీనివల్ల విద్యార్థుల భద్రత మరింత మెరుగుపడటమే కాకుండా, సదరు కార్మికులకు అదనపు జీవనోపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ రవాణా సేవలను గరిష్టంగా సద్వినియోగం చేసుకోవడం, పూల్డ్ మొబిలిటీని (వాహనాలను పంచుకోవడం) ప్రోత్సహించడం మరియు పారదర్శకమైన నిర్వహణ ప్రమాణాలను నెలకొల్పడం ద్వారా సైబరాబాద్‌ను ఒక ఆదర్శవంతమైన మోడల్‌గా మార్చడమే తమ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ శ్రీ నారాయణ అమిత్, ఐఏఎస్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత అనేది పాఠశాల గేటుతో ముగిసిపోదని, ఒక బిడ్డ ఇల్లు వదిలి బయటకు వచ్చినప్పటి నుండి తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకునే వరకు అది కొనసాగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు తెచ్చేలా సైబరాబాద్ కమిషనరేట్ మరియు ఎస్‌సీఎస్‌సీతో కలిసి సీఎంసీ శేరిలింగంపల్లి పూర్తి స్థాయిలో పనిచేస్తుందని స్పష్టం చేశారు. అనంతరం ఎస్‌సీఎస్‌సీ (ాజూజ) సీఈఓ నవేద్ ఖాన్ క్షేత్రస్థాయి సర్వే వివరాలను సభకు వివరిస్తూ, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎస్‌సీఎస్‌సీ వాలంటీర్ల బృందాలు సైబరాబాద్ పరిధిలోని 526 విద్యాసంస్థల్లో దాదాపు 4.1 లక్షల మంది విద్యార్థులపై ఈ భౌతిక సర్వే నిర్వహించినట్లు తెలిపారు. సర్వేలోని ముఖ్యమైన అంశాల ప్రకారం.. దాదాపు 80 శాతం విద్యాసంస్థలు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నప్పటికీ, కేవలం 30 శాతం మంది విద్యార్థులు మాత్రమే ఆ సేవలను వినియోగించుకుంటున్నారు. మిగిలిన విద్యార్థులు సొంత వాహనాల్లో ప్రయాణించడం వల్ల ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యాసంస్థల వద్దకు దాదాపు 2 లక్షల వాహనాలు వస్తూ పెద్ద లోపానికి కారణమవుతున్నాయని చెప్పారు. రోడ్డుపై వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గిస్తూనే, విద్యార్థులకు సురక్షితమైన, సులువైన మరియు అందుబాటులో ఉండే రవాణా పరిష్కారాన్ని అందించడమే ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. టీజీఎస్‌ఆర్‌టీసీ (౧+ూ=ాజ) డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీమతి అపర్ణ కల్యాణి మాట్లాడుతూ, టీజీఎస్‌ఆర్‌టీసీ అతిపెద్ద ప్రజా రవాణా వ్యవస్థను నడుపుతోందని, తమ డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు బస్సులు అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పాటిస్తాయని తెలిపారు. అయితే విద్యాసంస్థలతో సరైన సమన్వయం లేకపోవడం మరియు విద్యార్థులు ఎక్కడ నివసిస్తున్నారు, ఎలా ప్రయాణిస్తున్నారనే ఖచ్చితమైన సమాచారం అందుబాటులో లేకపోవడమే ఇప్పటివరకు ఉన్న ప్రధాన లోపమని, ఇప్పుడు ఈ సరికొత్త సాంకేతిక వేదిక ద్వారా అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. విద్యాశాఖకు చెందిన మండల్ విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు ఇప్పుడు అరుదైన సంఘటనలు కావని, బాధితుల్లో చాలా మంది యువకులు మరియు విద్యార్థులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో విద్యా వ్యవస్థ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు. విద్యార్థుల పెంపకంలోనే రోడ్డు భద్రతపై అవగాహన ఒక భాగం అయ్యేలా పాఠశాలలతో కలిసి పనిచేస్తామని చెప్పారు. సదస్సు ముగింపులో విద్యాసంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ఈ కార్యక్రమం యొక్క సాంకేతిక ఇంటర్‌ఫేస్ మరియు దశలవారీ అమలు వ్యూహంపై ప్రతినిధులకు సమగ్రంగా వివరించారు. ఈ అవగాహన సదస్సులో కూకట్‌పల్లి డీసీపీ శ్రీ రితిరాజ్, ఐపీఎస్; ఉమెన్ సేఫ్టీ వింగ్ (ఔాఔ) డీసీపీ శ్రీమతి సృజన కె, ఐపీఎస్; ట్రాఫిక్ డీసీపీ శ్రీమతి శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్; శేరిలింగంపల్లి జెడ్సీ శ్రీ నారాయణ అమిత్, ఐఏఎస్; కూకట్‌పల్లి జెడ్సీ శ్రీ మయాంక్ సింగ్, ఐఏఎస్; టీజీఆర్‌టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ శ్రీమతి అపర్ణ కల్యాణి; ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (జూాజ×) డైరెక్టర్ శ్రీ రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. హాజరైన అధికారులందరూ పోలీస్ కమిషనర్ ఆలోచనలను సమర్థిస్తూ, ఈ కార్యక్రమ విజయవంతానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా

**హైదరాబాద్, మే 22:** తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ.. తన రాజీనామా విషయమై సీఎం కార్యదర్శికి కూడా ముందస్తు సమాచారం పంపారు.ఆకునూరి మురళి నేతృత్వంలోని విద్యా కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి సమర్పించిన కొన్ని సిఫార్సులు తీవ్ర వివాదానికి దారితీశాయి. ముఖ్యంగా రాష్ట్రంలో ఉపాధ్యా యులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది వేతనాలు మార్కెట్ ప్రమాణాల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని, వాటిని సమీక్షించి 'హేతుబద్ధీకరించాలని' కమిషన్ చేసిన వ్యాఖ్యలపై ఉపాధ్యాయ సంఘాలు భగ్గుమన్నాయి.దీనికి తోడు ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేసి, ఇంటర్ విద్యను కూడా పాఠశాల విద్యలోనే విలీనం చేయాలనే ఆలోచనలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఈ సిఫార్సులపై ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలతో పాటు ఉపాధ్యాయ సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాయి. ఏసీ రూమ్‌లలో కూర్చుని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియకుండా ఇలాంటి నివేదికలు ఇచ్చారంటూ ప్రతిపక్ష నేతలు కమిషన్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి దీటుగా మార్చాలనే పట్టుదలతో ఉండే ఆకునూరి మురళి.. గతంలో ఏపీ విద్యాశాఖలోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. అయితే తెలంగాణ విద్యా కమిషన్ సిఫార్సుల చుట్టూ ముసిరిన రాజకీయ జగడం, ఉపాధ్యాయ లోకం నుంచి వచ్చిన తీవ్ర వ్యతిరేకత, అంతర్గత ఒత్తిళ్ల వల్లే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్లు సచివాలయ వర్గాల ద్వారా తెలుస్తోంది.




# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..

## క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ, గుజరాత్..!

భారీ విజయంతో క్వాలిఫయర్ 1 ఆడాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లింది.ఉప్పల్‌లో 256 పరుగులు ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమివ్వగా.. కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సన్‌రైజర్స్ బౌలర్లు గొప్పగా రాణించినా ఆర్సీబీని 165లోపు కట్టడి చేయలేకపోయారు. దాంతో.. హైదరాబాద్ మూడో స్థానానికే పరిమితమైంది.ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్‌కు బౌలర్లు భారీ స్కోర్ సమర్పించుకోగా.. ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమిచ్చాడు. శివాంగ్ ఓవర్లో మూడు సిక్సర్లు, ఫోర్‌తో ఏకంగా 23 పరుగులు పిండుకున్నాడు. ప్రమాదక రంగా మారిన అయ్యర్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. సిక్సర్‌కు యత్నిం చిన అయ్యర్ మిడాన్‌లో అభిషేక్ చేతికి చిక్కాడు. కాసేపటికే షకీబ్ ఓవర్లో కవర్స్‌లో ఆడిన విరాట్ కోహ్లీ(15) స్మరణ్ చేతికి చిక్కాడు. దాంతో. పవర్ ప్లేలో ఆర్సీబీ 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. కీలక వికెట్లు పడడంతో పడిక్కల్, పటిదార్ ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నారు.




కానీ, పడిక్కల్‌ను ఔట్ చేసి రెండో వికెట్ సాధించాడు మలింగ. ఆ తర్వాత కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) .. సన్‌రైజర్స్ క్వాలిఫ యర్ 1 అవకాశాల్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఆడాడు. పెద్ద షాట్లకు వెళ్లకుండావికెట్ కాపాడుకుంటూ స్ట్రయిక్ రొటేట్ చేశారు. పార్ట్ టైమ్ బౌలర్ హెడ్ ఓవర్లో పాటిదార్ పెద్ద షాట్ ఆడి బౌండరీ వద్ద చిక్కాడు. 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ జయభేరి మోగించింది.క్వాలిఫయర్ 1 పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాపార్డర్ విధ్వంసంతో కొండంత స్కోర్ కొట్టింది. ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మ(56) మెరుపు ఆరంభాన్నివ్వగా.. ఇషాన్ కిషన్(79), క్లాసెన్(51) జోడీ తర్డ శతకాలతో ఆర్సీబీ బౌలర్ల భరతం పట్టింది. వీరిద్దరూ శతక భాగస్వామ్యం నెలకొల్పగా.. డెత్ ఓవర్లలో నితీశ్ రెడ్డి(29 నాటౌట్) సిక్సర్లతో రెచ్చిపోగా హైదరాబాద్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



**జనోదయ : శేర్లింగంపల్లి:**

నడిగడ్డ తాండలో విద్యుత్ సమస్య పరిష్కారం కోసం గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఏఈ వినతి పత్రం సమర్పించారు. గిరిజన సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ తండాలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు చాలా వరకు శిథిలావస్థకు చేరి వంగిపోయి ఉన్నాయి. వర్షాకాలంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటి స్థానంలో వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు నివాస గృహాల లోపల ఉన్నాయి. దీనివల్ల ఇంటి నిర్మాణాలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది . ఆ స్తంభాలను తొలగించి రోడ్డ పక్కన, లైన్‌లోకి మార్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై ఏఈ సానుకూలంగా స్పందించి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులు సభావత్ హన్మ నాయక్, గౌరవ అధ్యక్షులు యం రెడ్యానాయక్,కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, ఉపాధ్య క్షులు నాయిని రత్నకుమార్,సభ్యులు కాట్రావత్ శంకర్ నాయక్, అంగోత్ మోతీరామ్ నాయక్ పాల్గొన్నారు.

జనోదయ



# అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యం

**జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**జిల్లాస్థాయి సభలో వివిధ శాఖల స్టాళ్లు ఏర్పాటు**

**ఇందిరమ్మ చీరలు, కళ్యాణలక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ, ఉపాధి హామీకి కంప్యూటర్ల అందజేత**

జనోదయ : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి) అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవా ల్, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు హాజరయ్యారు.ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాట రీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, ఎంపీడీఓలకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ, ఉద్యాన వన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... సీ ఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటి వర కు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజే యడం, చైతన్యపర్చడం, భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేసే కా ర్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రజా పా లన ప్రగతి ప్రణాళిక అమలు చేస్తున్నదని తెలిపారు.రాష్ట్రంలో 27 నెలలుగా ప్రజా పాలన సాగుతున్నదని, అన్ని వర్గాల ప్ర జలకు సహాయం అందుతుందని తెలిపారు. అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల్లో కార్యక్రమాలు నిర్వహించామని, అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వామ్యులు చేసేందుకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. మరో వెయ్యి ఏండ్ల పాటు ఆలయం ఉండేలా తీర్చిదిద్దుతున్నా మని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఊపు అం దుకున్నాయని, దేశానికి రోల్ మోడల్ ఈ పథకమని పేర్కొన్నారు. సొంత ఇంటి కల నిజం చేసేందుకు రూ.5 లక్షలు ఇస్తున్నామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు సొంత ఇల్లు కల నిజం చేయడంతో పాటు ఎందరికో ఉపాధి మార్గం దొ రుకుతుందని తెలిపారు. త్వరలో రెండో దశలో అర్హులకు ఇ స్తామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ మంజూరు అయిందని, రూ.200 కోట్లతో 20 ఎకరాల్లో నిర్మిస్తున్నామని వెల్లడించారు. నాణ్యమైన భోజనం, విద్య అందిస్తామని తెలిపారు.కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచా మని, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు రానున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గానికి ఒకటి వస్తాయని, ఒక్కో స్కూల్ లో 1500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 36 వేల బెడ్స్ ఆసుపత్రుల్లో అందుబాటు లోకి రానున్నాయని తెలిపారు. లో వోల్టేజి పరిష్కారానికి సబ్ స్టేషన్లను ప్రారంభించామని, నూతన వాటి నిర్మాణానికి శంకు స్థాపన చేశామని పేర్కొన్నారు. రైతులు నిర్ణీత డబ్బులు చెల్లిస్తే రైతులకు విద్యుత్ కనెక్షన్, స్తంభాలు ఇస్తారని, అలాగే ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఉన్న లూస్ వైర్లు, స్థంభాలు





తొలగిస్తా రని తెలిపారు. జిల్లా అభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి మార్చి 6 న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మొత్తం 99 రోజుల కార్యా చరణ కింద 10 థీమ్ లతో 10 శాఖల ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు పుల్కం రాజు, జిందం కళ, వైస్ చైర్మన్లు నరాల శేఖర్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు స్వరూప, రాజు, సబేరా బేగం, విజయ, ఆత్మ వేములవా డ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచా రి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2034 వరకు సీఎంవని నమ్మితే అసెంబ్లీని రద్దు చేసే దమ్ముందా?

**మేము రాజీనామా చేస్తాం.. మీరూ చేయండి**

**రేవంత్ ముఖం చూసి ఓటర్లు ఓట్లేయలే**

**రేవంత్ సీఎం కావాలని ఎవరూ కోరుకోలే**

**పేమెంట్, మేనేజ్‌మెంట్ కోటాలో సీటు కొన్నవ్**

**నువ్వు శక్తిమంతుడివైతే మహబూబ్‌నగర్ ఎంపీ సీటును ఎందుకు గెలిపించుకోలే?**

**నువ్వు ప్రజానాయకుడివైతే ఎంపీగా ఉన్నప్పుడు ఒక్క ఎమ్మెల్యేనైనా ఎందుకు గెలిపించుకోలే?**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం**

హైదరాబాద్, మే 22 : రేవంత్‌రెడ్డి ముఖం చూసి రాష్ట్ర ఓటర్లు ఎవరూ ఓట్లు వేయలేదని, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని ఎవరూ కోరుకోలేదని కేటీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణభవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేమెంట్, మేనేజ్‌మెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి సీఎం సీటు కొనుక్కున్నారని విమర్శించారు. 'రేవంత్‌రెడ్డీ.. నువ్వు శక్తిమంతుడివి అనుకుంటే మహబూబ్‌నగర్ ఎంపీ సీటును ఎందుకు గెలిపించుకోలేదు? నువ్వు ప్రజానాయకుడివైతే ఎంపీగా ఉన్నప్పుడు ఒక్క ఎమ్మెల్యేనైనా ఎందుకు గెలిపించుకోలే?, ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ అయినా, కార్పొరేటర్‌ను అయినా ఎందుకు దక్కించుకోలేకపోయినవ్? అని నిలదీశారు. '2034 కాదు.. 2054 దాకా సీఎంగా ఉండు.. నీ పార్టీకి నువ్వు అడ్డగోలు పైసలు ఇస్తున్నవ్. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఏటీఎంలా మారింది. బీజేపీ నిన్ను పట్టుకోదు. దానికి మీకు మంచి ఫెవికాల్ బంధం నడుస్తున్నది. రేవంత్‌రెడ్డి అయినా, ఇంకొరైనా ఎవరైనా కలలు కనవచ్చు. కలలు కనండి.. కానీ, కథలు చెప్పకండి. పిట్టకథలు, లొట్టకథలు చెప్పే అధికారంలోకి వచ్చిండ్రు. పెట్రోల్ మీద కేసీఆర్ రూ.36 తీసుకుంటున్నారు అన్నారుగా? ఇప్పుడు తగ్గిస్తే ఎవరు వద్దంటున్నారు' అని ప్రశ్నించారు.నిజంగా రేవంత్‌రెడ్డికి 2034 వరకు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటాననే ధైర్యం ఉంటే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దామా? అని కేటీఆర్ సవాల్ చేశారు. 'రాష్ట్రంలో అద్భుతమైన పాలన ఉన్నట్టు ప్రజలు అనుకుంటున్నారని మీరు భావిస్తే అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం.. ప్రజలు తీర్పు ఇస్తారు. మేము రాజీనామా చేస్తాం. మీరూ రాజీనామా చేయండి. బీజేపీవాళ్లు రాజీనామా చేయకపోయినా అసెంబ్లీ డిజాల్వ్ అయిపోద్ది. సీఎం రెడీగా ఉంటే మా పార్టీకి చెందిన 27 మంది సభ్యులం రాజీనామా చేస్తాం. మీ కాంగ్రెస్ సభ్యులతోపాటు మా పార్టీ నుంచి మీ పార్టీలో చేరినవారితో కూడా రాజీనామా చేయించు. ఎన్నికలకు పోదాం. అంతధైర్యం లేకపోతే, కనీసం మా పార్టీ నుంచి గుంజుకున్న తొమ్మిది మందితో అయినా రాజీనామా చేయించు ఎన్నికలకు వెళ్దాం. ప్రజానాయకుడివని భావిస్తే కనీసం ఈ పని అయినా చెయ్' అని సవాల్ విసిరారు.ఫ్యూచర్ లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ గురించి మాట్లాడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. ఫార్మాసిటీ ఏర్పాటు కోసమనే నిబంధనలతో భూమిని సేకరించినట్టు గుర్తుచేశారు. నాచురల్ గ్యాస్ వాడుతామని, కర్బన ఉద్గారాలు, కాలుష్యానికి అవకాశం ఉండబోదని నిబంధన ప్రకారం 14,000



ఎకరాలకు కేంద్ర పర్యావరణశాఖ నుంచి అనుమతి తీసుకున్నట్టు తెలిపారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమిలో ఇప్పుడు రేవంత్ సర్కార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని విమర్శించారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూమి అయినందున దాన్ని వేరే అవసరాలకు వాడటానికి వీలు లేదనే విషయాన్నే హరీశ్‌రావు చెప్పారని పేర్కొన్నారు.